TELGO - 124

# పరలోకం



The Cooperative Office For Call And Guidance at Sultanah
Tel. 4240077 Fax 4251005 P.O.Box 92675 Riyadh 11663 Al-Swaidi Str. K.S.A
Under the Supervision of Ministry of Islamic Affairs Endowment
and Call and Guidance

# أحكام اليوم الآخر

أعده وترجمه للغة التلجو

## شعبة توعية الجاليات في الزلفي

الطبعة الأولى ١٤١٩/١١ هـ.

ح شعبة توعية الجاليات بالزلفي ، ١٤١٩هـ

*فهرسة مكتبة الملك فهد الوطنية أثناء النشر*

المكتب التعاوني للدعوة والإرشاد وتوعية الجاليات بالزلفي
اليوم الآخر - الزلفي.
٢٨ ص ؛ ١٠ × ١٤ سم
ردمك : ٥ - ٤٩ - ٨١٣ - ٩٩٦٠
(النص باللغة التلجو)
١- القيامة ٢- الجنة والنار
٣- الحياة الأخرى أ- العنوان
ديوي ٢٤٣ ١٩/٤٢٨٦

رقم الايداع ١٩/٤٢٨٦
ردمك : ٥ - ٤٩ - ٨١٣ - ٩٩٦٠

صف وإخراج: **شعبة توعية الجاليات في الزلفي**

الحمد لله رب العالمين والصلاة والسلام على أشرف الأنبياء والمرسلين وعلى آله وصحبه أجمعين، أما بعد:

فإن من أصول الإيمان وأركانه الستة الإيمان باليوم الآخر، فلا يكون الإنسان مؤمناً حتى يؤمن بما ورد في كتاب الله وما صح من سنة الرسول ﷺ مما يتعلق بذلك اليوم. وإن العلم باليوم الآخر والإكثار من ذكره مهم لما له من تأثير كبير على صلاح نفس الإنسان وتقواه واستقامته على دين الله، فما يقسي القلب ويجرىء على المعاصي مثل الغفلة عن ذكر ذلك اليوم وأهواله وشدائده الذي قال الله فيه: ﴿**يوما يجعل الولدان شيبا**﴾ وقال أيضاً: ﴿**يا أيها الناس اتقوا ربكم إن زلزلة الساعة شيء عظيم، يوم ترونها تذهل كل مرضعة عما أرضعت وتضع كل ذات حمل حملها، وترى الناس سكارى وما هم بسكارى، ولكن عذاب الله شديد**﴾

# పరలోకం

సర్వ స్తోత్రములు సర్వ లోకాలకు పోషకుడైన అల్లాహ్ కే చెందును. అల్లాహ్ కరుణ మరియు శాంతి ఘనత గల ప్రవక్త పై, అతని కుటుంబీకుల పై మరియు అతని అనుచరుల పై కురువు గాక. (ఆమీన్). అమ్మా బఅద్:

విశ్వాస ఆరు స్థంబాలలో పరలోక విశ్వాసం ఒక మూల స్థంభము. మానవుడు దివ్య గ్రంథము ఖుర్ఆన్ మరియు ప్రవక్త ﷺ సూక్తుల (సహీ హదీసుల) లో పరలోకము గురించి తెలుపబడిన రీతిలో విశ్వసించనంత వరకు విశ్వాసి (ముస్లిం) కాదు. పరలోక విషయాలను తెలుసుకొని ఎల్లప్పుడు దాని జ్ఞప్తి లో ఉండుట చాల ముఖ్యము. ఈ మూలంగా ఆత్మ శుద్ధి, దైవభీతి మరియు ఇస్లాం పై స్థిరముగా నుండే భాగ్యము కలుగును. ఆ నాటి కష్టాల, బాధల జ్ఞాపం నుండి అశ్రద్ధతనం కంటె మరొకటి కఠిన హృదయులుగా మార్చునది మరియు పాపానికి ఒడిగట్టే ధైర్యం ఇచ్చునది లేదు. అల్లాహ్ ఇలా తెలుపెను:

﴿ يَوماً يَجْعَلُ الْوِلْدَانَ شِيبًا﴾ المزمل:١٧

"ఆదినము బాలురను ముసలి వానిగ జేసివేయు నట్టిదినము". (73: ముజమ్మిల్: 17)

మరో చోట ఇలా తెలుపెను:

﴿ يَا أَيُّهَا النَّاسُ اتَّقُوا رَبَّكُمْ إِنَّ زَلْزَلَةَ السَّاعَةِ شَيْءٌ عَظِيمٌ. يَوْمَ تَرَوْنَهَا تَذْهَلُ كُلُّ مُرْضِعَةٍ عَمَّا أَرْضَعَتْ وَ تَضَعُ كُلُّ ذَاتِ حَمْلٍ حَمْلَهَا وَتَرَى النَّاسَ سُكَارَى وَمَا هُمْ بِسُكَارَى وَلَكِنَّ عَذَابَ اللهِ شَدِيدٌ ﴾ الحج: ١–٢

"ఓ ప్రజలారా! మీరు మీ ప్రభువునకు భయపడండి. నిశ్చయముగ ప్రళయ కాలము నందలి భూకంపము చాల గొప్ప విషయము. మీరు ఆ దినమును చూచునపుడు ప్రతి పాలిచ్చు స్త్రీ తన చంటిబిడ్డను మఱచి పోవును. ప్రతి గర్భిణికి గర్భము జారిపడును. ప్రజలు మత్తులుగ కనబడుదురు (వాస్తవముగ) వారు మత్తులో ఉండరు. కాని దేవుని శిక్ష చాల కఠినమైనది". (22: హజ్: 1-2).

## మరణం:

1: ప్రతి జీవికి ఇహలోకములో అది చివరి మెట్టు. అల్లాహ్ చెప్పెను:

﴿ كُلُّ نَفْسٍ ذَائِقَةُ الْمَوْتِ ﴾ آل عمران: ١٨٥

"ప్రతి మనిషి చావును చవి చూస్తాడు". (3: ఆలిఇమ్రాన్: 185).

మరో చోట ఇలా చెప్పెను:

﴿ كُلُّ مَنْ عَلَيْهَا فَانٍ ﴾ الرحمن: ٢٦

"భూమిపైనున్న వారందరు నశింతురు". (55: రహ్మాన్:26).

ప్రవక్తకు ప్రత్యేకంగ చెప్పెను:

﴿ إِنَّكَ مَيِّتٌ وَإِنَّهُمْ مَيِّتُونَ ﴾ الزمر: ٣٠

"నీవు చావవలసి యున్నది మరి వారు చావ వలసి యున్నది".
(39: జుమర్: 30).

ఇహలోకము లో ఏ మానవునికీ శాశ్వతము లేదు. అల్లాః ఆదేశం:

﴿ وَمَا جَعَلْنَا لِبَشَرٍ مِّن قَبْلِكَ الْخُلْد ﴾ الأنبياء: ٣٤

"నీకు పూర్వము ఏ మానవుడు శాశ్వతముగ జీవించియుండు నట్లుగ మేము జేయలేదు". (21: అంబియా: 34).

చావు కచ్చితమైన విషయము. అందులో సందేహానికి చోటు లేదు. అయిన అనేక మంది అశ్రద్ధగ ఉన్నారు. కాని ముస్లిం (విశ్వాసి) అధికంగా దాని జ్ఞప్తిలో ఉండాలి. దానికి సిద్ధమయి యుండాలి. వృధాగా సమయము దాటక ముందే ఇహలోకములోనె పరలోక సామాగ్రి (సద్ధి) తయారు చేసుకోవాలి. ప్రవక్త ﷺ చెప్పారు:

قال رسول ا لله ﷺ : (( اغْتَنِمْ خَمْسًا قَبْلَ خَمسٍ: حَياتَكَ قَبلَ مَوتِك، وَ صِحتَكَ قَبْلَ سَقمِكَ، وَ فَراغَكَ قَبلَ شُغلِكَ، وَ شَبَابَكَ قَبلَ هَرمِكَ، وَ غِناكَ قَبلَ فَقرِكَ. ))

"ఐదు విషయాలను మరో ఐదు విషయాలకంటే ఎంతో ఉత్తమ మైనవని తెలుసుకో: జీవితాన్ని చావు రాక ముందు. ఆరోగ్యమును వ్యాధికి (అనారోగ్యముకు) ముందు. తీరికను పనులు మోపు కాక ముందు. యౌవనమును వృధ్ధాప్యము కు ముందు మరియు కలిమిని (సిరివంతమును) బీదరికముకు ముందు". (హాకిం, బైహఖి ఫి షాఅబిల్ ఈమాన్). గమణార్హమైన విశయమేమనగా! శవం తన వెంట

సమాధిలో ఇహలోక సామాగ్రి తీసుకెళ్లదు. తన ఆచరణ మటుకే తనతో ఉంటుంది. అందుకు సత్కార్యాల సామాగ్రి వెంట తీసుకెళ్లే ప్రయత్నం చేయు. దాని మూలంగనే నీవు అచ్చట సుఖాలు పొందుతావు. అల్లాః కరుణతో ఆ శిక్షల నుండి రక్షన కూడ పొందుతావు.

**2:** మనిషి చావు గుప్తముగానుంది. అది అల్లాః తప్ప ఎవరికి తెలియదు. ఎవరికి చావు ఎక్కడ వచ్చునో ఎప్పుడు వచ్చునో ఎవరికీ తెలియదు. ఎందుకనగ ఇది అగోచర జ్ఞానంలో ఒకటి. అందుకే అల్లాఃకు మాత్రమే ఇది తెలియును.

**3:** చావు (యమ దూత) వచ్చిన తరువాత దానిని నెట్టేయడం, ఆలస్యము చేయడం మరియు చావు రాకుండ పరిగెత్తడము కాని పని. అల్లాః చెప్పేను:

﴿ وَلِكُلِّ أُمَّةٍ أَجَلٌ فَإِذَا جَاءَ أَجَلُهُمْ لاَ يَسْتَأْخِرُونَ سَاعَةً وَلاَ يَسْتَقْدِمُونَ﴾
الأعراف: ٣٤

"ప్రతి జాతి వారికొక గడువు నియమింప బడియున్నది. మరియు వారి గడువు వచ్చినప్పుడు ఒక గడియ వెనుకగాని ముందుగాని వారు కానేరరు". (7: ఆరాఫ్: 34).

**4:** విశ్వాసుని వద్దకు మలకుల్ మౌత్ (యమదూత) అందమైన ముఖము, సువాసన దుస్తుల తో వస్తాడు. అతని తో కరుణ దూతలు స్వర్గము యొక్క శుభవార్తలు వినిపిస్తు హాజరవుతారు. అదే విషయమును అల్లాః ఇలా తెలిపాడు:

﴿ إِنَّ الَّذِينَ قَالُوا رَبُّنَا اللهُ ثُمَّ اسْتَقَامُوا تَتَنَزَّلُ عَلَيْهِمُ الْمَلَائِكَةُ أَلَّا تَخَافُوا وَلَا تَحْزَنُوا وَأَبْشِرُوا بِالْجَنَّةِ الَّتِي كُنتُمْ تُوعَدُونَ ﴾ فصلت: ٣٠

"ఎవరు మా ప్రభువు అల్లాః అని పలికిరో, మరల అందు స్థిరముగా నుండిరో వారి యొద్దకు దేవదూతలు దిగివచ్చి 'మీరు భయపడ కండి. మరియు చింత పడకండి మీతో వాగ్దానము చేయబడుతున్న స్వర్గముతో సంతోష పడండి" అని పలుకుదురు. (41: హామీం అస్సజ్దా :30).

అవిశ్వాసుని వద్దకు యమదూత భయంకరమైన నల్లటి రూపము లో దుర్వాసన దుస్తులతో వస్తాడు. అతనితో శిక్షదూతలు శిక్షల శుభవార్త తో హాజరవుతారు. ఈ విషయమే అల్లాః ఇలా చెప్పెను:

﴿ وَلَوْ تَرَى إِذِ الظَّالِمُونَ فِي غَمَرَاتِ الْمَوْتِ وَالْمَلَائِكَةُ بَاسِطُوا أَيْدِيهِمْ أَخْرِجُوا أَنفُسَكُمُ الْيَوْمَ تُجْزَوْنَ عَذَابَ الْهُونِ بِمَا كُنتُمْ تَقُولُونَ عَلَى اللهِ غَيْرَ الْحَقِّ وَكُنتُمْ عَنْ آيَاتِهِ تَسْتَكْبِرُونَ ﴾ الأنعام: ٩٣

"దుర్మార్గులు మరణ కష్టములో నున్నపుడు దేవదూతలు తమ చేతులు ఎదచాచుచు 'ఓయి మీరు మీఆత్మలను తీసి వేయండి మీరు దేవుని పై అసత్యములు పలుకుచుండినందువలన అతని సూచనలను గర్వము తో తిరస్కరించు చుండినందు వలన ఈ దినము అవమాన కరమైన బాధ మీకు ఫలితముగ లభించును. అని పలుకుట నీవు చూచినచో గొప్ప విషయమనుకొందువు". (6: అన్ఆమ్: 93).

చావు వచ్చినప్పుడు వాస్తవము స్పష్టమయి అసల్ సంగతేమిటో ప్రతీ ఒకరికి తెలుస్తుంది. అల్లాహ్ చెప్పెను:

﴿ حَتَّى إِذَا جَاءَ أَحَدَهُمُ الْمَوْتُ قَالَ رَبِّ ارْجِعُونِ. لَعَلِّي أَعْمَلُ صَالِحاً فِيمَا تَرَكْتُ كَلاَّ إِنَّهَا كَلِمَةٌ هُوَ قَائِلُهَا وَمِن وَرَائِهِمْ بَرْزَخٌ إِلَى يَوْمِ يُبْعَثُونَ ﴾ المومنون: ٩٩، ١٠٠

"తుదకు వారిలో నొకనికి చావు వచ్చునపుడు 'ఓ నా ప్రభువా! నన్ను తిరిగి పంపి వేయుము. నేను వదలి వచ్చిన దానిలో సత్కార్యము చేయుదును' అని పలుకును. అట్లుకానేరదు అది ఒక మాట, దానిని అతడు పలుకు చున్నాడు. వారు మరల సజీవులై లేచు దినము వరకు వారి ముందర అడ్డు ఉన్నది". (23: మూమినూన్: 99,100).

అవిశ్వాసులు మరియు పాపాత్ములు ఇహలోకానికి తిరిగి వచ్చి సత్కార్యములు చేయాలని కోరుదురు కాని అప్పుడు ఆ పశ్చాతాపము ఏమి పనికి రాదు. అల్లాహ్ చెప్పెను:

﴿ وَ تَرَى الظَّالِمِينَ لَمَّا رَأَوُا الْعَذَابَ يَقُولُونَ هَلْ إِلَى مَرَدٍّ مِن سَبِيلٍ ﴾ الشورى: ٤٤

"మరియు నీవు పాపాత్ములను చూచెదవు. వారు బాధను చూచునపుడు తాము తిరిగి పోవుటకు మార్గము గలదా! అని పలుకుదురు". (42: షూరా: 44).

**5:** తన దాసులపై అల్లాహ్ కరుణ (ఒకటేమనగా) మరణానికి ముందు ఎవరి చివరి మాట (పలుకులు) 'లాఇలాహ ఇల్లల్లాహ్' ఉండునో అతను స్వర్గానికి ప్రాప్తుడవుతాడు. ప్రవక్త ﷺ చెప్పారు:

قال رسول ا لله ﷺ: (( مَنْ كَانَ آخِرُ كَلاَمِـهِ ، لآ إلـه إلا ا لله دَخَـلَ الْجَنَّـة ))
رواه أبو داود رقم الحديث: ٣١١٤

"ఈ ప్రపంచములో ఎవరి చివరి పలుకులు "లాఇలాహ ఇల్లల్లాః" ఉండునో వారు స్వర్గములో ప్రవేశిస్తారు". ఎందుకనగ ఈ తీవ్రమైన సమయము లో మనిషి కలిమహ్ పఠించడము అసాధ్యము. అది తను (ముఖ్లిస్) సన్మ్రతుడు అయితె తప్ప. మరియు (గైర్ ముఖ్లిస్) నైర్మల్యము లేని వ్యక్తి మరణ వేధనలో గల కష్టాలను భరించ లేక అది మరసి పోవును. అందుకు స్క్రాత్ లో ఉన్న వ్యక్తికి దగ్గర కూర్చున్నవారు కల్మ తల్ ఖీన్ చేయడం (ఉపదేశించడం) పుణ్యకార్యము.

సమాధి:

ప్రవక్త ﷺ చెప్పారు: శవాన్ని సమాధి లో పెట్టి అతని బంధువులు తిరిగి పోతుండగ అతడు వారి చెప్పుల శబ్దం వింటాడు. అప్పుడు ఇద్దరు దూతలు వచ్చి అతన్ని కూర్చో బెట్టి 'ఇతని గురించి నీవేమంటుంటువి?' అని ప్రశ్నిస్తారు. 'అతను అల్లాః దాసుడు మరియు అల్లాః ప్రవక్త 'అని సాక్షమిస్తున్నానని విశ్వాసుడు బదులిస్తాడు. 'ఇదిగో నరకములో నీ ఈ స్థలాన్ని చూడు దానికి బదులుగా స్వర్గములో ఈ స్థలము అల్లాః నీకు నొసంగాడు." అని అతనికి చెప్పబడుతుంది. అతడు (స్వర్గము నరకము) రెండు చూస్తాడని ప్రవక్త ﷺ చెప్పారు. మరియు అవిశ్వాసి లేదా వంచకున్ని

'ఇతని గురించి నీవేమంటుంటువి?' అని ప్రశ్నిస్తారు. "నాకు తెలియదు లోకముతీరు నేనన్నాను' అని అతను సమాధాన మిస్తాడు. 'నీవు తెలుసుకోలేదు మరియు ఖుర్ఆన్ పఠించలేదంటు ఇనుప గదములతో ఒకపెట్టుపెడుతే దాన్ని భరించలేక అరుస్తాడు అతని కేకను ఇరుజాతుల తప్ప సమీపములోనున్న వారందరు వింటారు. (బుఖారి, ముస్లిం).

ఆత్మను సమాధిలో నున్న దేహములో పంపడం అది పరలోక విషయము. మనిషి ఊహలకు అందనిది. అయిన సమాధిలో శుభాలకు, వరాలకు అర్హులైన విశ్వాసులకు శుభాలు. మరియు శిక్షలకు అర్హులైన అవిశ్వాసులకు శిక్షలు జరగడం వాస్తవమేనని ముస్లిములందరు ఏకీభవించారు. అల్లాః చెప్పెను:

﴿ النَّارُ يُعْرَضُونَ عَلَيْهَا غُدُوًّا وَعَشِيًّا وَيَوْمَ تَقُومُ السَّاعَةُ أَدْخِلُوا آلَ فِرْعَوْنَ أَشَدَّ الْعَذَابِ ﴾ المؤمن: ٤٦

"ఉదయము సాయంత్రము వారు అగ్ని యదుట రప్పింప బడుచుందురు. మరియు తీర్పు దినము వచ్చినప్పుడు ఫిరౌను జనులను చాల కఠినమైన బాధలో ప్రవేశింప జేయండని సెలవగును". (40: మోమిన్: 46).

ప్రవక్త ﷺ చెప్పెను:

قال رسول الله ﷺ: (( تَعَوَّذُوا بِاللهِ مِن عَذَابِ الْقَبر )) رواه مسلم

"సమాధి శిక్షల నుండి అల్లాః శరణ కోరండి". (ముస్లిం). బుద్ధి జ్ఞానము తో గమనిస్తె ఇది ఇన్కార్ చేయలేని విషయము. ఇలాంటి ఉదాహారణాలు మానవుడు ఎన్నో చూస్తాడు. నిద్ర పోయిన వ్యక్తి కలలో ఎంతో శిక్షించ బడుతున్నట్టుగా చూస్తాడు, అరుస్తాడు సహాయము కోరుతాడు. కాని అతని ప్రక్కనే ఉన్న వ్యక్తికి అతని గురించి ఏమి తెలియదు. ఇహలోకము లోనే ఇలా ఉన్నప్పుడు చావు బ్రతుకులో ఎంతో తేడా వున్న ఆ మరణాంతర విషయాన్ని ఊహించ గలమా?. సమాధి లో శిక్ష ఆత్మ దేహము రెండికగును. ప్రవక్త ﷺ చెప్పెను: 'సమాధి పరలోకము యొక్క మొదటి మెట్టు అది క్షేమంగ దాటిన వారికి ఆ తరువాత చాల సుఖము గలదు మరియు క్షేమంగ దాటని వారికి ఆ తరువాత చాల కష్టము గలదు'. (తిర్మిజి). విశ్వాసి అధికంగ దాని శిక్షల నుండి శరణ కోరుతుండాలి. ప్రత్యేకంగ నమాజ్‌లో సలాంకు ముందు. మరియు సమాధి, నరక శిక్షలకు కారణమగు పాపాల నుండి దూరముండుటకు ప్రయత్నించాలి. అనేక మంది సమాధిలో దానము చేయబడుతారు కాబట్టి సమాధి శిక్ష (అజాబె ఖబర్) అనబడింది. మునిగి పోయిన వారు, కాలి పోయిన వారు మరియు క్రూర జంతువులకు ఆహారముగానైన వారందరికి శిక్షలు బర్‌జఖ్ (ఇహపర లోకాల మధ్య స్థానం)లో తప్పవు. సమాధి శిక్షలు అనేక రకాలుగానుండును: ఇనుప గదములతో కొట్ట బడును. సమాధి చీకటి తోనిండి పోవును. నరక పడకలు వేయబడి నరక ద్వారములు తీయబడును. చెడు

కార్యములు దుర్వాసన, అందవికారంగా మరియు భయంకరమైన రూపములో తోడుగా నుండును. ఈ శిక్షలు అవిశ్వాసికి మరియు వంచకునికి శాశ్వతంగా నుండును. కాని విశ్వాసి అయిన పాపాత్మునికి పాపాల ప్రకారము శిక్ష జరిగిన తరువాత ఖతమై పోవును.

(స్వచ్ఛమైన) విశ్వాసుని సమాధి విస్తీర్ణము చేయబడి నూర్ (కాంతి)తో నింపబడును మరియు స్వర్గ ద్వారముల తో సువాసన, స్వర్గము యొక్క గాలి వస్తుండగ స్వర్గ పడకలు వేసి యుండును. మరియు సత్కార్యములు సువాసనతో నిండి అందమైన రూపము లో తోడుగానుండును.

## ప్రళయ దినము మరియు దాని సూచనలు:

**1:** శాశ్వతంగా ఉండుటకు అల్లా ఈ లోకాన్ని సృష్టించలేదు. ఒక రోజు రానుంది అంతము కానుంది. ఆరోజే "ఖియామత్" రోజు. ఏలాంటి సందేహము లేని యథార్థం అది. అల్లాః చెప్పెను:

﴿ إِنَّ السَّاعَةَ آتِيَةٌ لا رَيبَ فِيهَا ﴾ الحج: ٧

"పునరుత్థాన దినము రానున్నది, అందెట్టి సందేహము లేదు". (22: హజ్: 7).
మరో చోట ఇలా చెప్పెను:

﴿ وَقَالَ الَّذِينَ كَفَرُوا لاَ تَأْتِينَا السَّاعَةُ قُلْ بَلَى وَرَبِّي لَتَأْتِيَنَّكُمْ ﴾ سبأ: ٣

"మాకు ప్రళయకాలము రాదు అని అవిశ్వాసులు పలుకుదురు. నీవు చెప్పు ఎందుకు రాదు అది తప్పక మీకు వచ్చును". (34: సబా: 3).
ప్రళయ దినము సమీపములోనే ఉంది. అల్లాః చెప్పెను:

﴿ اِقْتَرَبَتِ السَّاعَة ﴾ القمر: ١

"తీర్పు కాలము సమీపించినది". (54: ఖమర్: 1). మరో చోట

﴿ اِقْتَرَبَ لِلنَّاسِ حِسَابُهُمْ وَهُمْ فِي غَفْلَةٍ مُعْرِضُون ﴾ الأنبياء: ١

"ప్రజలకు తీర్పు కాలము సమీపించినది. వారు అజాగ్రత్తలో పడి విముఖులై యున్నారు". (21: అంబియా: 1).

ఆ సమీపము అనేది మన అందాజ ప్రకారం లేదు. మరియు మానవులు దాన్ని తెలుసు కోలేరు. కాలము గడిసిన ప్రకారం అది కేవలం అల్లాకే తెలుసు.

ప్రళయదిన విషయము అగోచరమైనది అది కేవలం అల్లాకే తెలుసు. ఆవిషయమును అతను తనసృష్టిలో ఎవరికి తెలుపలేదు. అల్లా చెప్పెను:

﴿ يَسْأَلُكَ النَّاسُ عَنِ السَّاعَةِ قُل إِنَّمَا عِلْمُهَا عِندَ اللهِ وَمَا يُدرِيكَ لَعَلَّ السَّاعَةَ تَكُونُ قَرِيبا ﴾ الاحزاب:٦٣

"ప్రజలు ప్రళయకాలమును గూర్చి నిన్ను అడుగు చున్నారు. దాని విషయము దేవునికే తెలియును అని ఓ ప్రవక్తా! పలుకుము. దాని విషయము నీకేమి యెఱుక. ప్రళయ కాలము సమీపము లోనే కావచ్చు". (33: అహ్ జాబ్: 63).

ప్రవక్త ﷺ దానికి ముందు వచ్చే సూచనలు సూచించారు అందులో కొన్ని క్రింద తెలుప బడుతున్నవి.

అందులో ఒకటి: మసీహుద్దజ్జాల్ రానున్నాడు. అతని రాకతో ఘోరమైన అరాచకం ప్రభలిపోతుంది. అల్లాః అతనికి ఇచ్చిన శక్తి తో విచిత్ర కార్యక్రమాలు ప్రజలకు చూపిస్తాడు అందుచేత అనేక మంది మోసబోతారు. ఆకాశానికి ఆజ్ఞ ఇస్తె అది వర్షం కురుపిస్తుంది. అతని ఆజ్ఞతో అప్పటికప్పుడే మొక్కలు మొలుస్తాయి. మృత్యువున్ని జీవిస్తాడు తదితర వింతలు చూపిస్తాడు. మరియు ప్రవక్త ﷺ చెప్పారు: అతడు కాణుడు. అతడు స్వర్గము నరకము లాంటి రెండు విషయాలు చూపిస్తాడు. వాస్తవానికి అతను నరకము అని చెప్పేది స్వర్గము మరియు స్వర్గము అని చెప్పేది నరకము. అతడు 40 రోజులు భూమిపై నివసిస్తాడు. ఒక రోజు ఒక సంవత్సరముగ, ఒక రోజు ఒక నెలగ, ఒక రోజు ఒక వారముగ నుండును. మిగిత రోజులు సామాన్య రోజులుగానుండును. అతడు మక్కా మదీన తప్ప ప్రతి దేశము తిరుగును. ప్రళయ దిన సూచనల్లో రెండవది: ఈసా ؑ దిమిష్క్ (damascus) (ఇది సీరియ దేశము యొక్క రాజధాని) తూర్పున తెల్లని స్థంభము (మీనార్) నుండి ఫజర్ నమాజ్ సమయములో దిగి వచ్చును. జమాఅత్ తో ఫజర్ నమాజ్ చేసుకొని దజ్జాల్ ను వెతికి సంహరించుదురు. ప్రళయ దిన సూచనల్లో మూడవది: పశ్చిమ దిశ నుండి సూర్యోదయమగును. అది చూసి భయము తో కంపించి పోయి అనేక మంది (ఇస్లామే సత్యమని) విశ్వసించుదురు. కాని ఆ సమయాన ఏమి లాభ ముండదు. తదితర ఎన్నో సూచనలున్నవి.

**2:** ఈ భుమిపై కేవలం దుర్మార్గులు దుష్టులు మిగిలి ఉన్నప్పుడు ఖియామత్ వచ్చును. అది ఏవిధంగనగా: ఖియామత్ కు ముందు ఒక మందమారుతమయిన గాలి వీస్తుంది దాని తో విశ్వాసులు చనిపోతారు. ఇక అల్లాః సృష్టంతటిని చంపి ప్రపంచాన్ని నశింపజేయాలను కున్నప్పుడు "సూర్" (పెద్ద శంకు) ఊదుటకు (ఇస్రాఫీల్) దూతకు ఆజ్ఞ ఇస్తాడు. దాన్ని విన్న ప్రజలందరు సొమ్మసిల్లి పోతారు. అదే విషయము అల్లాః ఈ ఆయత్ లో తెలిపాడు:

﴿ وَنُفِخَ فِي الصُّورِ فَصَعِقَ مَنْ فِي السَّماوَاتِ وَالأَرْضِ إلاَّ مَنْ شَاءَ ا للهُ﴾
الزمر: ٦٨

"సూరు (శంకు) ఊదబడును. కావున ఆకాశములలోను భూమిలోనున్న వారందరు సొమ్మసిల్లి పోవుదురు. కాని అల్లాః కోరిన వారు (సొమ్మసిల్లరు)". (39: జుమర్: 68).

అది శుక్రవారము రోజగును. ఆ తరువాత దేవదూతలు కూడ చనిపోయి పరమ పవిత్రుడైన అల్లాః తప్ప ఎవరూ ఉండరు.

**3:** గోరి లో ప్రవక్తల, (ధర్మయుద్ధములో మరణించిన అమరవీరుల) దప్ప అందరి దేహములను మట్టి తినేస్తుంది. కాని వెన్నెముక లోగల ఒక బీజము అటులే మిగిలి యుంటుంది. అల్లాః ఆకాశమునుండి వర్షము కుర్పిస్తే మల్లి దేహము తయారవును. అల్లాః ప్రజలందరికి పుణర్జన్మ ఇవ్వాలని కోరినప్పుడు శంకు ఊదుటకు నిర్ణయించబడిన దూత ఇస్రాఫీల్ను ముందు సజీవిగ

జేయును. అతను రెండవసారి "సూరు" ఊదగ అల్లాః సృష్టంతటిని జీవించును. మానవులందరు తొలిసారి (తల్లి గర్భము నుండి) వచ్చిన తీరు నగ్నముగ, ఖత్న (సున్నతి) చేయబడకుండ గోరీల నుంచి లేచి వచ్చెదురు. అల్లాః చెప్పెను:

﴿وَنُفِخَ فِي الصُّورِ فَإِذَا هُمْ مِنَ الأَجْدَاثِ إِلَى رَبِّهِمْ يَنْسِلُونَ.﴾ يس: ٥١

"సూరు ఊద బడును. అప్పుడే వారు తమ గోరీల నుండి లేచి తమ ప్రభునొద్దకు పరుగిడుదురు". (36: యాసీన్: 51). మరో చోట:

﴿ يَومَ يَخْرَجُونَ مِنَ الأَجْدَاثِ سِرَاعًا كَأَنَّهُمْ إِلَى نُصُبٍ يُوفِضُون. خَاشِعَةً أبصَارُهُمْ تَرْهَقُهُمْ ذِلَّةٌ ذَلِكَ الْيومَ الَّذِي كَانُوا يُوعَدُون ﴾ المعارج: ٤٣،٤٤

"ఆ దినమున వారు గోరీలనుండి లేచి ఒక గుర్తునకు పరిగెత్తి పోవునట్లు పరుగెత్తి పోవుదురు. అప్పుడు వారి కన్నులు క్రిందుగ నుండును వారిపై అవమానము క్రమ్ముకొను చుండును. ఇదే వారి తో వాగ్దానము చేయబడుచున్న దినము". (70: మఆరిజ్: 43,44).

ప్రవక్త ﷺ ఆదేశ ప్రకారం అందరికన్న ముందు మన ప్రవక్త మహమ్మద్ ﷺ భూమి నుండి వెలికి వచ్చెదరు. అందరు మహ్షర్ మైదానము వైపు పరుగెత్తెదరు. అది చాల విస్తీర్ణము మరియు విశాలమైన భూమి. అవిశ్వాసులు తలక్రిందులై ముఖముతో వచ్చెదురు. ఈ విషయము విన్న సహచరులు ముఖముతో ఎలా వచ్చెదురు? అని ప్రశ్నించిరి. "కాళ్ళ తో నడిపించు శక్తి గలవాడు

ముఖముతో కూడ నడిపించును" అని ప్రవక్త ﷺ సమాధానమిచ్చారు. అల్లాః మాటను (ఇచ్చట) తిరస్కరించిన వారు (అప్పుడు) గ్రుడ్డి వానిగ లేపబడుతారు. సూర్యుడు చాల దగ్గరనుంటాడు ప్రతి ఒకరు తమ కర్మల ప్రకారం చెమటలో మునిగి యుంటారు. కొందరు శీలమండల వరకు, కొందరు నడుము వరకు, కొందరు పూర్తిగ మునిగి యుందురు. కొందరికి అల్లాః ఆనాడు తన నీడలోనుంచును ఏనాడైతే తన నీడ దప్ప మరే నీడ ఉండదు. ప్రవక్త ﷺ చెప్పారు: ఏడు రకాల (గుణము గల) వారికి అల్లాః ఆనాడు తన నీడలోనుంచును ఏనాడైతే తన నీడ తప్ప మరే నీడ ఉండదు: **1:** న్యాయశీలుడైన పాలకునికి. **2:** యవ్వనాన్ని దైవారాధనలో మరియు దైవ విధేయతలో గడిపిన యువకునికి. **3:** మస్జిద్ లోనే తన మనస్సు లగ్నం చేసుకున్న వ్యక్తికి. **4:** కేవలం అల్లాః అభీష్టాన్ని పొందుటకు ప్రేమాభిమానాలుగల ఇద్దరు వ్యక్తులు వారు అల్లాః కొరకే కలుసు కుంటారు అల్లాః కొరకే వేరౌతారు. **5:** ఉన్నత వంశీయు రాలైన, అందమైన స్త్రీ దుష్ట క్రియకు అహ్వానిస్తే కేవలం అల్లాః భయముతో తిరస్కరించిన వ్యక్తికి. **6:** కుడి చెయ్యి దానం చేసినదేమిటో ఎడమ చెయ్యికి తెలియకుండ అంత రహస్యంగా దానా దర్మాలు చేసే వ్యక్తికి. **7:** ఏకాంతములో అల్లాః ధ్యానం చేస్తుండగా అతని కళ్ళనుండి కన్నీరు కారినటువంటి వ్యక్తికి". ఇది పురుషులకే ప్రత్యేకంగేమి లేదు. స్త్రీలకు తమ కర్మల ప్రకారము లెక్క జరుగును. సత్కార్యములు గలవారికి మంచి ఫలితము దుష్కార్యములు గలవారికి చెడు

ఫలితము లభించును. మరియు వారికి పురుషుల తీరు పూర్తి తీర్పు మరియు ప్రతిఫలము లభించును.

ప్రజలందరికి ఆ నాడు దాహము ఎక్కువగును. (50) వేల సంవత్సరాల ప్రమాణం గల ఒక రోజు అది. కాని విశ్వాసునికి అది ఫర్జ్ నమాజ్ చేసినంత సమయముగ అతి వేగంగ గడిసి పోవును. ఆ తరువాత విశ్వాసులు ప్రవక్తకు నొసంగ బడిన "హౌజె కౌసర్" వద్దకు వచ్చి "కౌసర్ నీరు" త్రాగుదురు. (అది గౌరవముగల చాల గొప్ప బహుమానము. అది అల్లాః మన ప్రవక్తకే ప్రత్యేకించెను. ప్రళయ దినమున ఆయన అనుచరులు అందు నుండి త్రాగుదురు. "కౌసర్ నీరు" పాలకన్న తెలుపుగ, తేనెకన్న తీపుగ మరియు ముష్కన్న ఎక్కువ సువాసన ఉండును. చుక్కలకన్న ఎక్కువ పాత్రలు అచ్చట ఉండును. ఒక్క సారి త్రాగిన వారికి మరెప్పుడూ దాహము కాదు.)

మహ్షర్ మైదానములో ప్రజలు తీర్పు కొరకు చాలా కాలము నిలుచుండి వారు తమ తీర్పు, లెక్క కొరకు ఎదిరి చూచుదురు. అచ్చటి బాధలు మరియు ఎండతాపాన్ని భరించలేక దైవసన్నిధి లో వారి గురించి సఫారసు చేయువారిని వెతుకుతు ఆదం ﷺ వద్దకు వస్తే అతను నాతో కాదనగ నూహ్ ﷺ వద్దకు వస్తారు అతను కూడ విన్నవించు కుంటాడు. తరువాత ఇబ్రాహీం ﷺ తరువాత మూస ﷺ, తరువాత ఈస ﷺ వద్దకు వస్తె వారు కూడ మాతో కాదని విన్నవించుకుంటారు. అప్పుడు ప్రవక్త ﷺ వద్దకు వస్తె నేను దీనికి

అర్హతగల వాన్నని ఆయన అల్లాః అర్ష్ క్రింద సజ్దా చేసి అల్లాః స్తోత్రములు పఠించి సఫారసు చేయు అనుమతి కోరుతారు. అప్పుడు అల్లాః "ఓ ముహమ్మద్ తలెత్తు నీ కోరిక తీర్చగలను అడుగు, సఫారసు చెయ్యి స్వీకరించ బడును" అని లెక్క తీర్పు కొరకు అనుమతిస్తాడు. ముందు ముహమ్మద్ ﷺ "ఉమ్మతీల" అనుచరుల తీర్పు అగును.

మొట్ట మెదట నమాజ్ గురించి ప్రశ్నించబడును అందులో పాస్ అయిన వారి కర్మలను మాత్రమే చూడబడును. ఫేల్ అయిన వారి కర్మలు రద్దు చేయబడును. అదే విధముగ ఐదు విషయాల గురించి ప్రశ్నించబడును. 1: నీ జీవితకాలాన్ని ఏ కార్యాల్లో గడిపావు? 2: నీ యౌవ్వనాన్ని ఏ కార్యాల్లో కృశింప జేశావు.? 3,4: ధనం ఎలా సంపాదిచావు? ఎలా ఖర్చు చేశావు? 5: తెలుసుకున్న విషయాలపై ఎంతవరకు ఆచరించావు?. అతని దాసుల మధ్య జరిగె తీర్పులో మొదటిది అన్యాయంగా రక్తాలు చిందించిన వారి తీర్పు. అప్పుడు నష్టపరిహారాన్ని కట్టించుటకు సత్కార్యాలు లేక దుష్టకార్యాలు తప్ప మరేమీ ఉండవు. ఈ విధంగ పీడుతులకు (అన్యాయం జరిగినవారికి) అన్యాయము చేసినవాని సత్కార్యాలు పంచి పెట్టబడును. ఇతని సత్కార్యాలు అయిపోయి ఇంక పీడితులు మిగిలి ఉంటె వారి పాపాలు అతని పై వేయబడును. నరకముపై వంతెన వేయబడును (ఆ వంతెన వెంట్రుకకన్న సన్నగ తలవారి కన్న కొచ్చగానుండును.) ప్రతి ఒకరు తమ కర్మల ప్రకారం దానిపై

దాటుదురు. కొందరు కనురెప్ప కొట్టినంత లో, కొందరు గాలి తీరు, కొందరు గుఱ్ఱపు రౌతు తీరు, కొందరు ప్రాకుచు పోవుదురు. దానికి కొండ్లుండును అవి ప్రజలను నరకములో పడవేయును. అందులో పడువారు అవిశ్వాసులు మరియు విశ్వాసి అయిన పాపాత్ములు. అవిశ్వాసులు శాశ్వతంగా అందులో నుందురు. కాని విశ్వాసులైన పాపాత్ములు అల్లాః కోరినన్ని రోజులు శిక్ష పడిన తరువాత స్వర్గానికి పంపబడుదురు. అల్లాః తనిష్టపడిన ప్రవక్తలకు, మహాభక్తులకు "తౌహీద్" (అల్లాః మాత్రమే ఆరాధ్య నీయుడని) సాక్షమిచ్చిన పాపాత్ముల సఫారసు చేయు అనుమతి ఇచ్చి వీరి సఫారసు తో వారిని నరకము నుంచి తీసి స్వర్గములో చేర్పించును. వంతెన దాటిన తరువాత - స్వర్గానికి అర్హులైన వారు - నరకము స్వర్గము మధ్యలో ఆగి యుందురు వారి పరస్పర అన్యాయాల తీర్పు వారి హృదయాల కల్మషాలను దూరము చేసిన తరువాత వారు స్వర్గములో చేరుదురు. స్వర్గస్తులు స్వర్గములో నరకవాసులు నరకములో చేరిన పిదప వారి ముందు వారు చూస్తుండుగా మృత్యును పోట్టేలు రూపములో స్వర్గనరకముల మధ్య "జిబ" చేయబడును. మల్లి ఓ స్వర్గవాసులారా! శాశ్వతంగా ఉండండి మరణం లేదు. ఓ నరకవాసులారా! మీకు శాశ్వతం మరణం లేదు అని అనబడును. ఒకవేళ సంతోషముతో చనిపోతే స్వర్గవాసులు చనిపోవుదురు. మరి బాధ చింత తో చనిపోతె నరకవాసులు చనిపోవుదురు.

## నరకము మరియు నరకశిక్షలు:

అల్లాః చెప్పెను:

﴿ فَاتَّقُوا النَّار الَّتِي وَقُودُهَا النَّاسُ وَالْحِجَارَةُ أُعِدَّتْ لِلْكَافِرِين ﴾ البقرة:٢٤

"ప్రజలు, రాళ్ళు ఇంధనం కాగల ఆ నరకాగ్ని నుండి భయపడండి. అది అవిశ్వాసుల కొరకు సిద్ధమైయున్నది". (2: బఖర: 24).

ప్రవక్త ﷺ చెప్పెను: 'మీరు కాల్చే ఇహలోక అగ్ని నరకాగ్ని లో 70వ భాగము'. ఇదే చాలై పోయేది కాదు అని సహచరులు అనగ 'ఈ అగ్ని కన్న నరకాగ్ని -69- భాగములు ఎక్కువ నుండును. ప్రతి భాగములో ఇంతే వేడి యుండును. అని బదులిచ్చారు. నరకములో ఏడు అంతస్తులు గలవు. ప్రతి అంతస్తు మరో అంతస్తు కన్న ఎక్కువశిక్ష (వేడి) గలది. ఎవరి కర్మల ప్రకారం వారు అందులో చేరుదురు. కాని వంచకులకు ఎక్కువ శిక్ష, బాధ గల క్రింది స్థానము గలదు. నరక వాసులలో తిరస్కారులకు శాశ్వతంగ శిక్ష జరుగును. కాలిపోయి నపుడల్లా చర్మము మారును. అల్లాః చెప్పెను:

﴿كُلَّمَا نَضِجَتْ جُلُودُهُمْ بَدَّلْنَاهُمْ جُلُودًا غَيْرَهَا لِيَذُوقُوا العَذَاب﴾ النساء: ٥٦

"వారి చర్మము కాలి పోవునపుడెల్ల దానికి బదులుగ వేరు చర్మమును వారు బాధ రుచి చూచుటకై కల్పించు చుందుము". (4: నిసా: 56).

మరో చోట:

﴿ وَالَّذِينَ كَفَرُوا لَهُمْ نَارُ جَهَنَّمَ لَايُقْضَى عَلَيْهِمْ فَيَمُوتُوا وَلَايُخَفَّفُ عَنْهُمْ مِنْ عَذَابِهَا كَذَلِكَ نَجْزِي كُلَّ كَفُورٍ ﴾ فاطر: ٣٦

"తిరస్కరించిన వారికి నరకాగ్నియున్నది. వారు చనిపోవుటకు వారికి చావు విధింపబడదు. దాని బాధ వారి నుండి తగ్గింపబడదు ఇటులే ప్రతి కృతఘ్ననకు శిక్ష విధించుచున్నాము". (35: ఫాతిర్:36).
మరో చోట వారికి సంకెళ్ళతో కట్టి బేడీలు వేయబడునని తెలుప బడింది:

﴿ وَتَرَى الْمُجْرِمِينَ يَوْمَئِذٍ مُقَرَّنِينَ فِي الأَصْفَادِ سَرَابِيلُهُمْ مِنْ قَطِرَانٍ وَتَغْشَى وُجُوهَهُمُ النَّارُ ﴾ إبراهيم: ٤٩، ٥٠

"ఆ దినమునందు పాపాత్ముల కొక్కొక్కరికి సంకెళ్ళు తగిలింప బడును. వారి బట్టలు గందకముతో చేయబడినవిగ నుండును. అగ్ని వారి మొగములను క్రమ్ముకొనును". (14: ఇబ్రాహీం: 49,50).
వారి తిండి విషయము ఇలా తెలుప బడెను:

﴿ إِنَّ شَجَرَةَ الزَّقُّومِ، طَعَامُ الأَثِيمِ، كَالْمُهْلِ يَغْلِي فِي الْبُطُونِ، كَغَلْيِ الْحَمِيمِ ﴾ الدخان: ٤٣-٤٦

"నిశ్చయముగా జెముడు వృక్షము పాపిష్టులకు ఆహారమగును. అది నూనె మడ్డివలె ఉండును. అది కడుపులో సలసలకాగు నీళ్ళవలె కాగును". (44: దుఖాన్: 43-46).
ప్రవక్త ﷺ గారి ప్రవచనం: 'జఖ్ఖూం ఒక చుక్కైన భూమిపై పడినచో భూమి పై ఉన్న వారి జీవనోపాయము చెడి పోవును. అది తినే

వారికి ఎంత బాధ ఉండునో. నరక శిక్షల కఠినత్వము మరియు స్వర్గ శుభాల గొప్పతనాన్ని ప్రవక్త ﷺ ఈలా విశదీకరించారు: 'ప్రపంచము లో అత్యధికంగ సుఖాలను అనుభవించిన అవిశ్వాసున్ని ఒక్క సారి నరకము లో ముంచి తీసి, నీవు ఎప్పుడైన సుఖాన్ని అనుభవించావా? అని ప్రశ్నిస్తే. 'లేదు ఎప్పుడూ లేదు' అని బదులిస్తాడు. అదే విధంగ ప్రపంచములో బీదరికాన్ని, కష్ట బాధలను అనుభవించిన విశ్వాసున్ని ఒక సారి స్వర్గము లో ప్రవేశించి ఎప్పుడైన నీవు బీదరికాన్ని కష్టాలను చూశావా? అని ప్రశ్నిస్తె, నేను ఎప్పుడూ చూడ లేదని బదులిస్తాడు. ఒక సారి స్వర్గములో మునిగి లేస్తే ఇహలోక బాధలు, కష్టాలు మరసిపోయి నట్టువుతుంది.

## స్వర్గము:

మహాభక్తుల కొరకు అది సదాకాలమైన, పవిత్రమైన నివాసము. దాన్ని ఏ కన్ను కాన లేదు, ఏ చెవులు వినలేదు మరియు ఎవరి మనుస్సు ఊహించలేదు. <దీని సాక్షానికి ఈ ఆయత్ చదవండి> :

﴿ فَلَا تَعْلَمُ نَفْسٌ مَا أُخْفِيَ لَهُمْ مِنْ قُرَّةِ أَعْيُنٍ جَزَاءً بِمَا كَانُوا يَعْمَلُونَ﴾ السجدة: ١٧

"వారికర్మలకు ప్రతిఫలంగా, కళ్లకు చలువ కలిగించే ఎటువంటి సామాగ్రి వారి కొరకు దాచిపెట్టబడిందో ఆ సామాగ్రిని గురించి ఏ ప్రాణికీ తెలియదు." (32: సజ్దా: 17).

అందులో కూడ స్థానాలు (దర్జాత్) గలవు విశ్వాసులు తమ కర్మల ప్రకారం అందులో ఉందురు. అల్లాః చెప్పెను:

﴿ يَرْفَعِ اللهُ الَّذِينَ آمَنُوا مِنكُمْ وَالَّذِينَ أُوتُوا الْعِلْمَ دَرَجَات﴾ المجادلة: ١١

"అల్లాః మీలో విశ్వాసులైన వారికిని విద్యగల వారికిని పదవులు ఉన్నతములుగా జేయును". (58: ముజాదల: 11).

వారు అందులోఇష్టానుసారం తింటు త్రాగుతు ఉందురు. అందులో నిర్మలమైన నీటి వాగులు, ఏ మాత్రము మారని రుచిగల పాల కాలువలు, పరిశుద్ధ తేనె కాలువలు మరియు సేవించే వారికి మధురంగా ఉండే మధ్యపానాలుండును. ఇది ప్రపంచము లాంటిది కాదు. అల్లాః చెప్పెను:

﴿ يُطَافُ عَلَيْهِمْ بِكَأْسٍ مِنْ مَعِينٍ، بَيْضَاءَ لَذَّةٍ لِلشَّارِبِينَ، لاَ فِيهَا غَوْلٌ وَلاهُمْ عَنْهَا يُنْزَفُون ﴾ الصافات: ٤٥-٤٧

"పరి శుభ్రమైన ద్రాక్ష రసములతో నిండుగిన్నెలు వారి వద్దకు తేబడును. అది తెల్లది గాను త్రాగు వారికి రుచిగానుండును. అందు తల తిరగదు, మరియు దాని వలన మతి చెడదు". (37: సాఫ్ఫాత్: 45-47).

అక్కడి (హూరె ఐన్) సుందర స్త్రీలతో వివాహము జరుగును. ప్రవక్త ﷺ చెప్పెను: 'స్వర్గము లో నున్న స్త్రీ ఒక్క సారి ప్రపంచ వాసులను త్రొంగి చూచినచో భూమ్యాకాశాల మధ్య కాంతి తో, సువాసన తో నిండిపోవును'. విశ్వాసులకు అతి పెద్ద వరము (న్యామత్) దైవ దర్శనమగును. స్వర్గవాసులకు మలమూత్రము, ఉమ్మి లాంటి ఏవి

ఉండవు. వారికి బంగారపు దువ్వెనలుండను. వారి చెమటలో కస్తూరి లాంటి సువాసన గలదు. ఈశుభాలు, వరాలు శాశ్వతంగానుండును. ఇవి తరగవు, నశించవు. ప్రవక్త ﷺ చెప్పెను: 'స్వర్గములో చేరిన వారు ముసలి వారు కారు. వారి సుఖాలకు అంతముండదు. అందులో అతితక్కువ అదృష్టవంతుడు చివరిలో స్వర్గములో చేరిన వాడు. అది అతనికి పది ప్రపంచాల కంటే చాల ఉత్తమముగా నుండును.

وصلى الله وسلم وبارك على نبينا محمد وآله

وصحبه أجمعين.

مطبعة النرجس التجارية
NARJIS PRINTING PRESS
تلفون : ٢٣١٦٦٥٣ / ٢٣١٦٦٥٤
فاكس : ٢٣١٦٨٦٦ الرياض

للإسهام في طباعة الكتب فإن المكتب له
حساب خاص بطباعة الكتب وهو
١٠٦٥٥ / ٢ شركة الراجحي المصرفية - فرع سلطانة

التاجلو - ١٢٤

# اليوم الآخر

